



కరీంనగర్ రామేశ్వర ఆలయంలో భక్తుల పూజలు



గన్నేరువరం మండలం కాసింపేటలోని మానసాదేవి ఆలయంలో శివలింగాలకు భక్తుల అభిషేకాలు



కరీంనగర్‌లోని పాతబజార్ శివాలయం వద్ద భక్తుల క్యూ



చొప్పదండిలోని శివకేశవ ఆలయంలో భక్తుల రద్దీ



విద్యుత్ కాంతులతో వేములవాడ రాజన్న ఆలయం

- ఘనంగా శివరాత్రి పర్వదినం
- శివ నామస్మరణలు, భజనలతో మార్మోగిన నగరం
- వెల్లివిరిసిన ఆధ్యాత్మికత

కరీంనగర్ కల్చరల్, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): శివ నామస్మరణతో నగరంలో బుధవారం ఎక్కడ చూసినా ఆధ్యాత్మిక వాతవరణం కనిపించింది. మహా శివరాత్రి సందర్భంగా భక్తులు వివిధ ఆలయాలను సందర్శించి ఉపవాసాలు పాటిస్తూ దైవదర్శనం చేసుకొని మొక్కులు చెల్లించుకు న్నారు. లింగోద్భవ కాలం వరకు జాగరణలతో పాటు బిళ్వదళాలు, గోగుపూలతో శివున్ని అర్చించి తరించారు.

● పాతబజార్ గౌరీశంకరాలయంలో ఉదయం సుప్రభాతసేవ, అభిషేకాలు సర్వదర్శనం ఏర్పాటు చేశారు.రాత్రి 12 గంటలకు శివలింగానికి మహాభిషేకం, విశేషాలంకరణ చేశారు. లింగోద్భవకాలం వరకు అభిషేకాలు కొనసాగగా విశేష సంఖ్యలో భక్తులు బారులు తీరి శివుని దర్శనం చేసుకున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా న్యాయమూర్తి ప్రతిమ, మున్సిఫ్ మెజిస్ట్రేట్ హేమలత, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్ దంపతులు, దేవాదాయశాఖ సహాయ కమిషనర్ నాయిని సుప్రియ హాజరై పూజలు నిర్వహించారు.

● కమాన్‌రోడ్ రామేశ్వరాలయంలో ఆలయ అర్చకుడు ఉరుమడ్ల శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో మహాశివుడికి ఫలరస పంచామృత, భస్మ అభిషేకాలు, విశేష అర్చనలు నిర్వహించారు. లింగోద్భవ కాల పూజలను నేత్ర పర్వంగా చేశారు. భగత్‌నగర్, భవానీ శంకరాలయంలో లింగోద్భవ కాలం వరకు పూజలు నిర్వహించారు. జాగరణతో పాటు అఖండ భజన నిర్వహించా రు. శ్రీహరినగర్ రామలింగేశ్వరాలయంలో లింగోద్భవ కాలం వరకు అభిషేక అర్చనలు జరిగాయి. ఆదర్శనగర్ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో రుద్రాభిషేకం, సాయంత్రం శివకల్యా ణం కన్నుల పండువగా నిర్వహించారు. రాత్రి శివపార్వతులను పల్లకీలో ఊరేగించారు. రాత్రి లింగోద్భవ పూజ, అభిషేకాలు జరిగాయి. రామచంద్రాపూర్ కాలనీ లోని దేవుళ్లపురి పంచముఖ హనుమదీశ్వరాలయంలో కాలనీ వాసులు పాల్గొన్నారు. మార్కండేయ నగర్ శివ భక్త మార్కండేయ ఆలయంలో, భగత్‌నగర్ రాంచం ద్రాపూర్‌కాలనీ దేవుళ్లపురిలో శివభక్త మార్కండేయ ఆలయంలో, గణేశ్‌నగర్ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భగత్‌నగర్ జడ్పీ క్వార్టర్స్‌లోని రాజరాజేశ్వరాలయంలో అభిషేక అర్చనల్లో మాజీ మేయర్ వై సునీల్ రావు దంపతులుపాల్గొన్నారు.



పాతబజార్ శివాలయంలో పూజలు చేస్తున్న బండి సంజయ్

పలు ఆలయాల్లో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి పూజలు

శివరాత్రి సందర్భంగా నగరంలోని పలు శివాలయాల్లో బుధవారం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ పూజలు నిర్వహించారు. ఆయా ఆలయాల బాధ్యులు ఆయనకు ప్రసాదం, శేష వస్త్రాలు అందజేశారు. పాతబజార్ గౌరీశంకరాలయంలో పూజల అనంతరం కమాన్‌రోడ్ రామేశ్వరాలయం, సప్తగిరికాలని గంగా పరమేశ్వరాలయంలో పూజలు చేశారు.



సైదాపూర్ మండలం గుజ్జులపల్లిలో మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక పూజలు



కరీంనగర్ పాతబజార్ శివాలయంలో పూజలు

ఎండుతున్న పంట పొలాలు
• అడుగంటిన భూగర్భ జలాలు
• జీవాలకు మేతగా వరిపొలాలు
6
ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి



వేములవాడ రాజన్న ఆలయంలో పూజలు చేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్, పక్కన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం

- నేడు పోలింగ్ • పోలింగ్ కేంద్రాలకు తరలిన సిబ్బంది
- పట్టభద్రుల స్థానంలో 56 , ఉపాధ్యాయ స్థానంలో 15 మంది పోటీ
- 15 జిల్లాల పరిధిలో 773 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు
- పట్టభద్రుల స్థానంలో 3,55,159 మంది, ఉపాధ్యాయ స్థానంలో 27,088 మంది ఓటర్లు

పట్టభద్రుల అభ్యర్థులు: 56
ఉపాధ్యాయ అభ్యర్థులు: 15

జిలాల్లో పట్టభద్రుల ఓటర్లు: 71,545
ఉపాధ్యాయ ఓటర్లు: 4,305
పోలింగ్ కేంద్రాలు: 103

పట్టభద్రుల నియోజకవర్గంలో ఓటర్లు: 3,55,159
ఉపాధ్యాయ నియోజకవర్గంలో ఓటర్లు: 27,088
పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలు: 499
ఉపాధ్యాయుల పోలింగ్ కేంద్రాలు: 274

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్)

పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ స్థానాల బుధవారం పోలింగ్ జరుగనున్నది. కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల పరిధిలోని 15 జిల్లాల్లో ఎన్నికలు నిర్వహించేందుకు పటిష్ఠమైన ఏర్పాట్లు చేశారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియం నుంచి భారీ బందోబస్తు మధ్య బ్యాలెట్లు, బాక్సులు, ఇతర పోలింగ్ సామగ్రిని తీసుకొని పోలింగ్ సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు బుధవారం తరలివెళ్లారు. పట్టభద్రుల నియోజకవర్గం లో 3,55,159 మంది ఓటర్లు ఉండగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గంలో 27,088 మంది ఓటర్లు ఉన్నారు. పట్టభద్రులు ఓటు వేసేందుకు 499 పోలింగ్ కేంద్రాలను, ఉపాధ్యాయులకు 274 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పట్టభద్రులు, ఉపాధ్యాయులకు కలిపి 93 కామన్ పోలింగ్ స్టేషన్లు ఉన్నాయి. మొత్తంగా 15 జిల్లాల పరిధిలో 773 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. గురువారం పట్టభద్రులు, ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

● జిల్లాలో 103 పోలింగ్ కేంద్రాలు

జిల్లా పరిధిలో గ్రాడ్యుయేట్ నియోజకవర్గంలో 71,545 మంది ఓటర్లు ఉండగా ఉపాధ్యాయ నియోజకవర్గంలో 4,305 మంది ఓటర్లుగా ఉన్నారు. వీరి కోసం 103 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందులో 85 పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలు కాగా, 18 ఉపాధ్యాయుల కోసం ఏర్పాటు చేశారు. జిల్లాలో 103 మంది ప్రిసైడింగ్ అధికారులు, 312 మంది పోలింగ్ అధికారులు, 36 మంది రిజర్వుడ్ సిబ్బంది పోలింగ్ విధులను నిర్వహించనున్నారు. జిల్లాలో 36 మంది మైక్రో అబ్జర్వర్లను, 12 మంది సెక్టార్ ఆఫీసర్లను ఎన్నికల కోసం నియమించారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి పోలింగ్ కేంద్రాలను, రిసెప్షన్ కౌంటర్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగనున్నది. పోలింగ్ ముగిసిన అనంతరం అన్ని జిల్లాల నుంచి బ్యాలెట్ బాక్సులను కట్టుదిట్టమైన భద్రత మధ్య జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన రిసెప్షన్ సెంటర్‌కు తరలిస్తారు. అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లను చేశారు. జిల్లాలో 144 సెక్షన్ అమలులో ఉంటుంది. సీసీ కెమెరాల నిఘాతోపాటు కంట్రోల్ రూమ్ నుంచి నిరంతరం పోలింగ్‌ను పర్యవేక్షించేందుకు ఏర్పాట్లు చేశారు. పట్టభద్రుల నియోజకవర్గానికి 56 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా, ఉపాధ్యాయ నియోజకవర్గంలో 15 మంది పోటీచేస్తున్నారు. ఎన్నికల్లో ఓటర్లు ఓటు వేసేందుకు ఓటరు గుర్తింపుకార్డుతోపాటు కేంద్ర ఎన్నికల సంఘం అనుమతించిన 12 రకాల గుర్తింపు కార్డులలో ఏదో ఒకదానిని చూపించి ఓటు హక్కును వినియోగించుకోవలసి ఉంటుంది. గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును



కరీంనగర్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో ఎన్నికల సామగ్రిని సరిచూసుకుంటున్న సిబ్బంది

మిగతా 8వ పేజీలో...

హుజూరాబాద్ ఆస్పత్రిలో 15 మంది ఔట్‌సోర్సింగ్ సిబ్బంది సస్పెన్షన్

హుజూరాబాద్, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): హుజూరాబాద్ ఏరియా ఆస్పత్రిలో పని చేస్తున్న 15మంది ఔట్ సోర్సింగ్ సిబ్బందిని కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం సస్పెండ్ చేశారు. ఆస్పత్రికి వచ్చిన రోగులను ప్రైవేట్ ఆస్పత్రులకు పంపిస్తున్నారని ఆరోపణల మేరకు వారం రోజుల క్రితం విచారణ జరిపిన డీఎంహెచ్‌వో వెంకటరమణ కలెక్టర్‌కు నివేదిక సమర్పించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు 15 మంది సిబ్బందిని తొలగించినట్లు ఆస్పత్రి సూపరింటెండెంట్ రాజేందర్‌రెడ్డి తెలిపారు.

పోలింగ్ కేంద్రాలకు తరలిన సిబ్బంది



కరీంనగర్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి సామగ్రితో వెళుతున్న సిబ్బంది





పోలింగ్ సామగ్రిని సరిచూసుకుంటూ..

ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు అధికారులు సర్వంసిద్ధం చేశారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుంచి సిబ్బంది ఎన్నికల సామగ్రిని తీసుకుని పోలింగ్ కేంద్రాలకు బుధవారం బయలుదేరారు. నియోజవర్గ పరిధిలోని 15 జిల్లాల్లో 773 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పోలింగ్‌ను ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. పోలింగ్ ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్సులను కరీంనగర్‌లోని రిసెప్షన్ సెంటర్‌కు తరలిస్తారు.





సిరిసిల్లలో..



జగిత్యాలలో..



పెద్దపల్లిలో..







కరీంనగర్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి పోలింగ్ కేంద్రాలకు వెళుతున్న సిబ్బంది, పెద్దపల్లి, సిరిసిల్లలో పోలింగ్ కేంద్రాల వివరాలను సరి చూసుకుంటున్న సిబ్బంది, కరీంనగర్‌లో పోలింగ్ సామగ్రితో మహిళా సిబ్బంది

విద్యార్థి ఆత్మహత్య

● చిన్నమెట్‌పల్లిలో పండుగపూట విషాదం



సంజయ్ (ఫైల్)

కోరుట్ల రూరల్, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): పండగపూట మండలంలోని చిన్న మెట్‌పల్లి గ్రామంలో విషాదం నింపింది. పరీక్షలో ఫెయిల్ అవుతాననే అనుమానంతో బుధవారం ఓవిద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామస్థులు.. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన మోతూరి వెంకటేష్-లత దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. రెండో కుమారుడైన సంజయ్(19) కల్లూర్ మోడల్‌స్కూల్‌లో ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్నాడు. తండ్రి వెంకటేష్ ఉపాధి నిమిత్తం గల్ఫ్‌కు వెళ్లాడు. లత తన కుమారులతో చిన్నమెట్‌పల్లిలో నివాసం ఉంటోంది. సంజయ్ ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాలలో ఫెల్ అయినట్లు తెలిపారు. ఈ విషయంలో సంజయ్ మనోవేదనకు గురయ్యేవాడు. శివరాత్రి రోజు తల్లి రాయికల్ మండలంలో జరిగే వేడుకల్లో పాల్గొనడానికి వెళ్లగా సంజయ్ ఇంటి వద్ద ఒక్కడే ఉన్నాడు. సాయంత్రం లత ఇంటికి చేరుకుని చూడగా సంజయ్ ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని మృతి చెంది కనిపించాడు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు అక్కడికి చేరుకుని పరిశీలించారు. సంజయ్ తల్లి లత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. సంజయ్ మృతితో పండగపూట గ్రామంలో విషాదం నెలకొంది.

తాటిచెట్టుపై నుంచి పడి గీతకార్మికుడి మృతి



ధర్మయ్య గౌడ్(ఫైల్)

గన్నేరువరం, ఫిబ్రవరి 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని జంగపల్లి గ్రామంలో తాటి చెట్టు పైనుంచి జారిపడి గీత కార్మికుడు మృతి చెందడంతో పండగపూట గ్రామంలో విషాదం నెలకొంది. ఎస్‌ఐ తాండ్ర నరేష్ కథనం ప్రకారం.. జంగపల్లి గ్రామానికి చెందిన ముత్యం ధర్మయ్యగౌడ్(59) వృత్తిరిత్యా గీత కార్మికుడు. రోజువారీ లాగే బుధవారం కల్లు గీసేందుకు తాటిచెట్టును ఎక్కి ప్రమాదవశాత్తు మోకుజారి కిందపడి తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టంనిమిత్తం జిల్లాఆసుపత్రికి తరలించారు.

గుర్తు తెలియని వ్యక్తి అనుమానాస్పద మృతి

సిరిసిల్ల క్రైం, ఫిబ్రవరి 26(ఆంధ్రజ్యోతి): సిరిసిల్లపట్టణం చంద్రంపేటలోని రాఘవేంద్ర రైస్‌మిల్ వెనుకాలగల స్థలంలో బుధవారం 35 సంవత్సరాల గుర్తుతెలియని వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతిచెంది ఉన్నాడు. స్థానికులు మృతదేహాన్ని చూసి పోలీసులకు సమాచారం అందించారు. మృతుడు ఎరుపు రంగు టీషర్టు, బ్లూరంగు జీన్ ప్యాంట్ ధరించి ఉన్నాడు. మృతదేహాన్ని మార్చురీగదికి తరలించి భద్రపరిచారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని టౌన్‌సీఐ కె కృష్ణ తెలిపారు.

ఐదుగురిపై పిచ్చికుక్క దాడి

చందుర్తి, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి) : పిచ్చికుక్క స్వైరవిహారం చేసి ఐదుగురిపై దాడిచేసిన సంఘటన మండలకేంద్రంలో బుధవారం జరిగింది. గ్రామస్థుల కథనం ప్రకారం... గ్రామానికి చెందిన పవన్ సాయి, రోషన్, దీక్షిత అనే చిన్నారులతో పాటు దాసరి అమృత, ఎడ్ల సత్తయ్యలపై పిచ్చికుక్క దాడిచేసి గాయపరిచింది. బాధితులను చికిత్స నిమిత్తం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి తరలించారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

కాల్వశ్రీరాంపూర్, ఫిబ్రవరి 26(ఆంధ్రజ్యోతి): పెగడపల్లి శివారులో బుధవారం పేకాట శిబిరంపై ఎస్‌ఐ వెంకటేష్ దాడి చేశారు. ఇద్దరు పట్టుబడగా ఐదుగురు పారిపోయినట్ల ఎస్సై తెలిపారు. వారి నుంచి రూ.30,240, మూడు సెల్ ఫోన్లు, ఆరు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకొన్నారు. వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

బీఎస్ఎన్ఎల్ ఆఫీసులో కేబుల్స్, బ్యాటరీల చోరీ

సుల్తానాబాద్, ఫిబ్రవరి 26(ఆంధ్రజ్యోతి): సుల్తానాబాద్ పట్టణంలోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో చోరీ జరిగింది. ఆవరణలో ఉన్న వైర్ల బండల్స్, బ్యాటరీలు గుర్తుతెలియని దొంగలు ఎత్తుకెళ్లినట్లు కార్యాలయ బాధ్యులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారించారు. బీఎస్ఎన్ఎల్ కార్యాలయం బాధ్యులు ఫిర్యాదు చేశారు. వైర్ల బెండిల్స్ అరవైవేల రూపాయల విలువ ఉంటుందని, బ్యాటరీలు ఇరవైవేల రూపాయల విలువ ఉంటుందని తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు చేశారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

వీణవంక ఫిబ్రవరి 26: మండలంలోని కనపర్తి గ్రామంలో పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుక రవాణా చేస్తున్నా ట్రాక్టర్‌ను పట్టుకొని పోలీసుస్టేషన్ తరలించారు. కోర్కల్ గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ కొలిపాక శ్రీధర్ సుద్దాల దేవడుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తోట తిరుపతి తెలిపారు.

ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

● ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు, ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకోవాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. బుధవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఎన్నికల మెటరీయిల్, బ్యాలెట్ బాక్సుల డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లను కలెక్టర్ సందర్శించారు. ఎన్నికల విధులు నిర్వహించే ప్రిసైడింగ్ అధికారులు, సిబ్బందికి పలు ఆదేశాలు, సూచనలు చేశారు. జిల్లాలోని పోలింగ్ కేంద్రాలకు వెళ్లే రూట్ మ్యాప్‌పై రూట్ ఆఫీసర్లతో చర్చించారు. బ్యాలెట్ బాక్సుల లాకింగ్ సిస్టమ్, సీలింగ్‌పై అవగాహన కల్పించారు. పోలింగ్ మెటీరియల్‌ను సరిచూసుకోవాలని, ఎక్కడా పొరపాట్లు జరగకుండా పోలింగ్ నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్టమైన ఏర్పాట్లు చేశామన్నారు. జిల్లాలోని 71,545 మంది పట్టభద్రుల ఓటర్లు, 4,305 మంది టీచర్లు ఓటర్లు ఉన్నారని అన్నారు. వీరి కోసం జిల్లాలో 103 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశామని, కరీంనగర్ రెవెన్యూ డివి జన్‌లో 69 గ్రాడ్యుయేట్, 12టీచర్ పోలింగ్ స్టేషన్లు ఉన్నాయన్నారు. హుజురాబాద్ రెవెన్యూ డివిజన్‌లో 16 గ్రాడ్యుయేట్, 6 టీచర్స్ ఎమ్మెల్సీ పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని చెప్పారు. గురువారం ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. ఓటు హక్కు కలిగిన వారు ఓటరు గుర్తింపు కార్డుతోపాటు కేంద్ర ఎన్నికల సంఘం అనుమతించిన 12 రకాల గుర్తింపుకార్డుల్లో ఏదో ఒకదానినిచూపించి ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి కోరారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



సిబ్బందికి సూచనలిస్తున్న కలెక్టర్ పమేలా సత్పతి

పుస్తెల తాడు చోరీ

సిరిసిల్ల క్రైం, ఫిబ్రవరి 26(ఆంధ్రజ్యోతి): సిరిసిల్ల పట్టణంలోని చంద్రంపేట గ్రామానికి చెందిన పసుల మంజుల అనే రాజన్న భక్తురాలి మెడలో నుంచి అగంతకులు పుస్తెలతాడు లాక్కెళ్లారు. మహాశివరాత్రి సందర్భంగా వేములవాడ రాజరాజేశ్వర స్వామి దర్శనానికి కాలినడకన చంద్రంపేట నుంచి వెళుతున్న మంజుల అనే భక్తురాలిని ద్విచక్రవాహనంపై వెంబడించిన ఇద్దరు అగంతకులు అగ్రహారం సమీపంలోని గుర్రవానిపల్లె వద్ద అటకాయించి ఆమె మెడలోనుంచి 3తులాల పుస్తెల తాడును లాక్కెళ్లారని బాధితురాలు పేర్కొంది. సమాచారం అందుకున్న పోలీసులు సిరిసిల్ల, వేములవాడ పట్టణాల మధ్య అగంతకుల కోసం గాలింపులు చేపట్టారు. సీసీ పుటేజీల ఆధారంగా అగంతకులను గుర్తించేందుకు పోలీసులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు.

హోరాహోరీగా ఎడ్లబండ్ల పోటీలు

గొల్లపల్లి, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): మహాశివరాత్రి పురస్కరించుకుని గొల్లపల్లి మండలం రాపల్లె గ్రామంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎడ్లబండ్ల పోటీలు బుధవారం హోరాహోరీగా సాగాయి. పోటీలను జగిత్యాల ఫస్ట్ ఆడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్ జడ్జ్ ఎస్ నారాయణ జెండా ఊపి ప్రారంభించారు. వివిధప్రాంతాల నుంచి వచ్చిన 17ఎడ్లబండ్లు పాల్గొన్నాయి. మంచిర్యాల జిల్లాకు చెందిన దెబ్బెట సాయివెంకటి ప్రథమ విజేతగానిలిచి దాత శ్రీరాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆలయకమిటీ అందించిన పావుతులం బంగారం కైవసం చేసుకున్నాడు. రెండో విజేతగా మండలంలోని వెన్గుమట్ల గ్రామానికి చెందిన నేరెళ్ల నరేష్ గౌడ్ నిలిచి శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆలయ కమీటీ అందిం చిన 10తులాల వెండి గెలుచుకున్నాడు. తృతీయ బహుమతిగా గ్రామ తాజామాజీ సర్పంచ్ నల్ల శ్యామ్-రాజమణి దంపతులు అందించిన 5 తులాల వెండిని ఎండపెల్లి మండలం చర్లపెల్లి గ్రామానికి చెందిన మాదాసు వెంకట శివ గెలుచుకున్నాడు. అనంతరం ఆలయ ప్రాంగణంలో విజేతలకు బహుమతులను ప్రదానంచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు మారంపల్లి బాబు, నల్ల శ్యామ్, కొక్కుల భూమయ్య, గండ్ర సత్యంరావు, నాయకులు సత్యానారాయణ గౌడ్, మల్లయ్య, శ్రీనివాస్, రాములు, వినోద్, ఆలయ కమీటీ సభ్యులు, భక్తులు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.



పోటీలను ప్రారంభిస్తున్న జగిత్యాల ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్‌జడ్జి ఎస్ నారాయణ

సీపీఆర్‌తో భక్తుడిని కాపాడిన ఎస్సై

ఓదెల, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): శివరాత్రి వేడుకలకు వచ్చిన భక్తుడు ఆకస్మాత్తుగా గుండెపోటుతో కుప్పకూలడంతో వెంటనే పొత్కపల్లి ఎస్‌ఐ స్పందించి సీపీఆర్ చేసి కాపాడాడు. ఓదెల భ్రమరాంబ మల్లికార్జున స్వామి క్షేత్రంలో బుధవారం శివరాత్రి వేడుకలకు వీణవంక మండలం చల్లూర్ గ్రామంనుంచి వాహనంలో భక్తులు హాజరయ్యారు. పూజలు, దర్శనం పూర్తి కాగా మరోకొద్ది సమయంలో తిరుగు ప్రయాణంలో ఉండగా చల్లూర్‌కు చెందిన ఓర్సు శ్రీనివాస్ గుండెపోటుతో కుప్పకూలాడు. అక్కడే బందోబస్తు విధుల్లో ఉన్న పొత్కపల్లి ఎస్‌ఐ దికొండ రమేష్ వెంటనే సీపీఆర్ చేసి రక్షించాడు. అనంతరం ప్రాథమిక చికిత్స చేసి అస్వస్థతకు గురైన శ్రీనివాస్‌ను ఆసుపత్రికి తరలించారు.



భక్తుడికి సీపీఆర్ చేస్తున్న ఎస్సై రమేష్

ఎండుతున్న పంటపొలాలు

● అడుగంటిన భూగర్భ జలాలు ● ఎడారిని తలపిస్తున్న వాగులు ● జీవాలకు మేతగా వరిపొలాలు

కరీంనగర్ రూరల్, ఫిబ్రవరి 26(ఆంధ్రజ్యోతి): కరీంనగర్ మండలంలోని పలుగ్రామాల్లో పచ్చని పొలాలు నీరులేక నెర్రెలు వారుతున్నాయి. యాసంగికి ఎంతో సంతోషంగా రైతులు వరి, మొక్కజొన్న పంటలను సాగుచేశారు. కానీ వేసవికాలం కూడా రానే లేదు.. అప్పుడేపొలాలు బీటలు వారుతున్నాయి. సాగు నీరు అందక పచ్చని పొలాలు ఎండిపోతున్నాయి. భూగర్భ జలాలు అడుగంటిపోయి బావులు బోరుమంటున్నాయని సాగు నీరందించాలని అధికారులను రైతులు వేడుకుంటున్నారు. కరీంనగర్ రూరల్ మండలంలోని మోతె, ఇరుకుళ్ల, మానేరు వాగుల్లో నీరులేకపోవడంతో పొలాలకునీరు అందడం లేదు. వాగుల్లోని వ్యవసాయ బావులు అడుగంటి పోతున్నాయి. ఎల్లంపల్లి, లోయర్ మానేరుడ్యాం, కొత్తపల్లి చెరువు, నారాయణపూర్ రిజర్వాయర్ నుంచి నీటి విడుదల చేయడం లేదు. దీంతో పొలాలు ఎండిపోగా రైతులు ఆందోళనకు గురవుతున్నారు. కరీంనగర్ మండలంలోని ఇరుకుల్ల, మొగ్దుంపూర్, నగునూర్, ఎలబోతారం, గోపాల్‌పూర్, దుర్శేడ్, నల్లగుంటపల్లి, మందులపల్లి గ్రామాల్లో సాగునీరుకు తీవ్రంగా ఇబ్బందులు తలెత్తుతున్నాయి. పొట్ట దశకు చేరిన సమయంలో నీటి విడుదల లేకపోవడంతో పొలాలు ఎండిపోతున్నాని రైతాంగం ఆవేదన వ్యక్తం చేస్తోంది. ఎస్సారెస్పీ నీరు కూడా సరిగా రావడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మోతె, ఇరుకుల్ల, మానేరు వాగు పూర్తిఎడారిగా మారడంతో పక్కనే బోరుబావుల్లో కూడా నీరులేని పరిస్థితి నెలకొంది. ఇప్పటికే పలువురు రైతులకు చెందిన దాదాపు 100ఎకరాలకు పైబడి పంటలు ఎండిపోయాయి. వరి, మొక్కజొన్నపంటలు నీరందక ఎండిపోతున్నాయి. వెంటనే మోతె వాగులోకి నీరు విడుదలచేస్తే ఇరుకుల్ల, మానేరువాగు నీరుచేరి భూగర్బజలాలు పెరగడంతోపాటు బావుల్లో నీటిమట్టం పెరిగి పంటలను రక్షించుకోవచ్చని లేకుంటే పూర్తిగా రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని రైతులు పేర్కొంటున్నారు. అధికారులు స్పందించి సాగునీటి సమస్యలు తీర్చాలని ఆయాగ్రామాల రైతులు కోరుతున్నారు.

రామడుగు: ఓవైపు మండలంలో వరద కాలువ.. గ్రావిటికెనాల్.. మరోవైపు ఎల్లంపల్లి పైపులైన్ ఉన్నప్పటికీ పంటలకు చుక్కనీరు అందడంలేదు. మండలంలోని షానగర్, కోరటపల్లి, మోతె గ్రామాల్లో సాగు నీరు అందక 200ఎకరాల్లో పొట్ట దశకు చేరుకున్న పంటలు ఎండిపోయే పరిస్థితిఏర్పడింది. మరో రెండు మూడు రోజులు పరిస్థితిఇలాగే కొనసాగితే పెద్దసంఖ్యలో పంటలు ఎండిపోయేపరిస్థితి ఏర్పడు తుందని రైతులుగగ్గోలు పెడుతున్నారు. ప్రభుత్వ యంత్రాంగం స్పందించి యుద్ధప్రతిపాదికన ఎల్లంపల్లి పైపులైన్ ద్వారా రిజర్వాయర్‌లోనికి నీటిని వదిలి అక్కడనుంచి నేరుగా మోతేవాగుకు నీటిని అందిస్తే తప్ప పంటలు తడిసే అవకాశంలేకుండా పోతుందని రైతులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.

గొర్రెలకు మేతగా మారిన వరి పంట..

సిరిసిల్ల రూరల్: సిరిసిల్లలో నీళ్లలేక ఎండిపోయిన వరిపంటలు గొర్రెలకు మేతగా మారిపోతున్నాయి. మల్కపేట రిజర్వాయర్ నుంచి నీటిని కాలువల్లోకి వదలకపోవడంతో సిరిసిల్ల అర్బన్ పరిధి పెద్దూర్ గ్రామంలోని వ్యవసాయ బావుల్లో నీరులేక వరి పంటలు ఎండిపోతున్నాయి. దీంతో రైతులు పశువులు, గొర్రెలకు మేతగా వదిలేశారు. పెద్దూర్ గ్రామ శివారులోని ఎద్దుగుట్ట ప్రాంతంలో ఉన్న కాసారం నర్సయ్యకు చెందిన రెండు ఎకరాలను గ్రామానికి చెందిన సలేంద్రి మల్లయ్య అనే రైతు కౌలు తీసుకుని వరి పంటను సాగు చేశాడు. పంట చేతికొచ్చే సమయంలో నీళ్ల లేకపోవడంతో గొర్రెలకు మేతగా వదిలేశారు. గ్రామానికి చెందిన తమ్మెట జీవన్‌కు చెందిన రెండు ఎకరాలు, సలేంద్రి మల్లయ్యకు చెందిన మూడు ఎకరాలు, గుర్రం నర్సయ్యకు చెందిన రెండు ఎకరాలు సైతం గొర్రెలకు మేతగా మారాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి మల్కపేట రిజ్వాయర్ నుంచి నీటిని చెరువుల్లోకి నింపి ఎండిపోతున్న పంటలను కాపాడాలని రైతులు కోరుతున్నారు.



సిరిసిల్ల: పెద్దూర్‌లో వరిపంటను మేస్తున్న గొర్రెలు



కరీంనగర్ రూరల్ : మందలపల్లిలో నీరు లేక ఎండిన మొక్క జొన్న పంట







కరీంనగర్ రూరల్ : చామనపల్లి, ఇరుకుల్ల, మొగ్దుంపూర్‌లో ఎండిపోయి బీటలు వారిన వరి, మొక్కజొన్న చేలు



రామడుగు మండలంలో ఎండుతున్న పొలంలో దిగాలుగా కూర్చొని ఆవేధన వ్యక్తం చేస్తున్న రైతు


వేములవాడ ఆలయం ఎదుట భక్తుల రద్దీ


విద్యుద్దీపాల వెలుగులో వేములవాడ రాజన్న క్షేత్రం


వేములవాడలో స్వామివారికి పట్టు వస్త్రాలు తీసుకువస్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్


ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పూజలు

శంభో శంకరా..

● భక్తజన సంద్రంగా వేములవాడ క్షేత్రం ● శివనామ స్మరణతో మారుమోగిన రాజన్న ఆలయం

వేములవాడ కల్చరల్, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): మహాశివ రాత్రి పర్వదినాన్ని పురస్కరిం చుకుని వేములవాడ క్షేత్రం బుధవారం శివనామస్మరణతో మారుమోగింది. స్వామివారిని దర్శించుకుని అభిషేకం చేసేందు కు భక్తులు భారీగా తరలివచ్చారు. వేములవాడ ఆలయంతోపాటు, పట్ట ణ వీధులు భక్తులతో కిక్కిరిసిపోయా యి. మంగళవారం రాత్రి 11 గంటల నుంచి స్థానికులు పెద్ద సంఖ్యలో స్వామి వారి దర్శనానికి క్యూలైన్‌లో ని ల్చున్నారు. తెల్లవారు జామున మూడు గంటల వరకు భక్తులకు దర్శనం కాకపో వడంతో భక్తులు పోలీసుల తీరుపైన అస హనం వ్యక్తం చేస్తూ పోలీసులు డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు. దీంతో సంఘ టన స్థలానికి చేరుకున్న ఆలయ ఈవో వినోద్‌రెడ్డి భక్తులకు నచ్చజెపి క్యూలైన్ త్వరగా కదిలేలా చర్యలు తీసుకున్నారు. ఉద యం స్వామి వారి ప్రత్యేక పూజల అనంత రం భక్తులకు లఘుదర్శనం అమలు చేశారు.

ఏర్పాట్ల పరిశీలన

భక్తులకు ఇబ్బందులు తలేత్తకుండా ప్రభు త్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్‌మహాజన్, ఈవో వినోద్‌రెడ్డి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్య వేక్షించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ భక్తుల క్యూలైన్‌లు, ధర్మగుండం, ఆలయ పరిసరాలను ప రిశీలించారు. కలెక్టర్, ఎస్పీ క్యూ లైన్లను క్రమబద్ధీ కరించి ఇబ్బందులు తలెత్తకుండా పర్యవేక్షించారు.

ఆకట్టుకున్న శివస్వాముల శోభాయాత్ర...

వేములవాడ రాజరాజేశ్వర స్వామి దీక్ష తీసుకున్న శివస్వాములు పంచామృతాలతో నిర్వహించిన శోభా యాత్ర ఆకట్టుకుంది. పంచామృతాలను నెత్తిన పె ట్టుకుని ఒగ్గుడోలు చప్పుళ్ల మధ్యం, డీజే సౌండ్స్ మధ్య రాజన్న పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ శోభాయాత్రను వైభవంగా నిర్వహించారు. శివస్వాములకు మహిళలు మంగళహారతలుతో స్వాగతం పలికారు. నాలుగు గం టల నుంచి ఐదు గంటల వరకు శివస్వాములకు కేటాయించిన సమయంలో రాజన్న అభిషేక పూజలో పాల్గొని రాత్రి మాలవిరమణ చేశారు.

అలరించిన కళాకారుల నృత్యప్రదర్శన..

శివార్చన వేదిక నిర్వహించిన సాంస్కృతిక కార్య క్రమాలు అలరించాయి. రాజన్న ఆలయ గుడి చెరువ లోని పార్కింగ్ స్థలంలో ఏర్పాటు చేసిన శివార్చన వేదికలో కళాకారులు తమ కళను ప్రదర్శించి భక్తులను ఆకట్టుకున్నారు.

ఆలయ ప్రధాన ద్వారానికి తాళం..

వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారి ప్రధాన ద్వారానికి పోలీసులు తాళాలు వేయడంతో భక్తులు అసహనం వ్యక్తం చేశారు. ఎవరు లోనికి, వెలుపలికి వెళ్లకుండా తాళం వేయడంతో ఆరుబయటనే భక్తులు నిరీక్షించాల్సి వచ్చింది. దీంతో పోలీసులు, ఆలయాధి కారులు, రాష్ట్ర ప్రభుత్వ తీరుపై భక్తులు మండిప డా రు. విషయాన్ని బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దృష్టికి తీసు కువెళ్లడంతో స్పందించి వెంటనే ప్రధాన ద్వారా తాళా న్ని తొలగించి భక్తులను లోనికి అనుమతించారు. ఆలయంలోని ఉత్సవ కమిటీ సభ్యులను పోలీసులు అడుగడుగున అడ్డుకోవడంతో ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు పలువురు పోలీసుల తీరుపై అసహనాన్ని వ్యక్తపరుస్తూ తిరిగివెళ్లిపోయినట్లు తెలిసింది.

భక్తి, శ్రద్ధలతో జాగరణ

రాజన్న ఆలయానికి పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు ఉపవాసం ఉండి జాగరణ దీపాలను వెలి గించి రాత్రంత పరమశివుడిని ఆరాధిస్తూ జాగరణ చేశారు. పార్కింగ్ స్థలంలో ఏర్పాటు చేసిన స్థలాల్లో పండ్లు, దుంపలు, మక్కసత్తు, గోగిపువ్వులతో అలంక రించి జాగరణ దీపాలు వెలిగించారు. రాత్రంత మెళు కువతో జాగరణ చేసి తెల్లవారు జామున వేకువనే ఉపవాస దీక్ష విరమించనున్నట్లు భక్తులు తెలిపారు.

విద్యుత్ కాంతుల్లో రాజన్న ఆలయం

మహాశివరాత్రి పర్వదినాన్ని పురష్కరించుకుని వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి వారి ఆలయం విద్యుత్ దీపాలతో వెలుగులు చిమ్ముతూ భక్తులను కనువిందు చేసింది. రాజన్న ఆలయ ప్రధాన గోపురా లతో పాటుగా ఆలయ ప్రహరీకి మిరుమిట్లు గొలిపే విద్యుత్‌దీపాలు, ఆలయ గుడి చెరువులోని పార్కింగ్ స్థలంలో పలు రకాల విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయ డంతో రాజన్న ఆలయంతో పాటుగా అనుబంధ ఆలయాలు కాంతులీనుతూ కనిపించాయు.

వైభవంగా మహాలింగార్చన

రాజన్న ఆలయంలో మహా లింగార్చన కార్యక్ర మాన్ని అర్చకులు ఘనంగా నిర్వ హించారు. మహా శివరాత్రిని పురష్కరించుకుని 128 మం ది అనువంశీక బ్రహ్మణ కుటుంబాలు మహా లింగార్చన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అర్చకులు వేదమంత్రోచ్చరనల మధ్య లింగాకృతిలో దీపాలను వెలిగించారు. రాత్రి 12 గంటల సమయంలో ఆల య అర్చకులు స్వామి వారికి లింగోద్భవాన్ని నిర్వ హించారు. బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.


ఇబ్రహీంపట్నం మండలం ఎర్దండి నుంచి గోదావరి జలాలు తీసుకెళ్తున్న భక్తులు


రాజన్న ఆలయ ఆవరణలో జాగరణ దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు


మహాలింగార్చన కార్యక్రమంలో పాల్గొన్న అనువంశిక అర్చకులు


కరీంనగర్‌లో శివాలయం వద్ద బారులు తీరిన భక్తులు


దుబ్బరాజన్న క్షేత్రంలో కోడె మొక్కులు చెల్లిస్తున్న భక్తులు




వేములవాడలో భక్తుల క్యూ

మహిమగల దేవుడు వేములవాడ రాజన్న.. కేంద్ర మంత్రి బండి సంజయ్

వేములవాడ: వేములవాడ రాజ రాజేశ్వరస్వామి మహి మగల దేవుడని, రాజన్న క్షేత్రం ఎంతో శక్తివంత మైనదని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజ య్‌కుమార్ అన్నారు. మహా శివరాత్రి సం దర్భంగా బుధవారం ఆయన వేములవాడ రాజ రాజేశ్వరస్వామిని దర్శిం చుకుని పట్టు వస్త్రాలు సమర్పిం చారు. అనంతరం మీడియాతో మాట్లా డుతూ రాజరాజేశ్వరస్వామిని దర్శించుకోవడం ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. దేశ ప్రధా ని నరేంద్ర మోదీ సైతం వేములవాడ రాజన్నను దర్శించుకున్నారన్నారు. మోదీ వేములవాడ రాజ న్నను దర్శించుకున్నప్పటి నుంచి దేశవ్యాప్తంగా భక్తులు వేములవాడ రాజన్న దర్శనానికి వెళ్లాలని అనుకుంటున్నారని తెలిపారు. మహా శివరాత్రి సందర్భంగా వేములవాడలో ఏర్పాట్లు చాలా బాగున్నాయని ప్రశంసించారు. బీజేపీ సీనియర్ నాయకుడు ప్రతాప రామకృష్ణ, జిల్లా అధ్యక్షుడు రెడ్డవేని గోపి, సెస్ మాజీ అధ్యక్షుడు అల్లాడి రమేష్, పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్, బండ మల్లేశం, గోపు బాలరాజు ఆయన వెంట ఉన్నారు.

దుబ్బరాజన్న క్షేత్రంలో..

సారంగాపూర్: జగిత్యాల జిలా దుబ్బ రాజన్న ఆలయంలో మహాశివరాత్రి వేడుకలు వైభవంగా జరిగాయి. భక్తులు స్వామి వారి ధర్శనం కోసం క్యూ లైన్‌లో బారులు తీరారు. కోడె మొక్కులు చెల్లిం చుకున్నారు. రాజన్న క్షేత్రం భక్త జనసందోహం తో కిటకిటలాడింది.

భక్త జన సంద్రంగా కోటిలింగాల

వెల్గటూర్: మహాశివరాత్రి సందర్బంగా బుధ వారం కోటిలింగాల పార్వతీ కోటేశ్వరస్వామి ఆలయం భక్తులతో కిటకిట లాడింది. భక్తులు వేలాదిగా తరలివచ్చారు. గోదావరి నదిలో పుణ్య స్నానాలు ఆచరించిన భక్తులు క్యూలైన్ల ద్వారా వెళ్లి స్వామి వారికి అర్చన, అభిషేకా దులు నిర్వహించారు. ఆలయ ఈవో కాంతారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు.

శివనామస్మరణతో మారుమోగిన క్షేత్రాలు

ఓదెల: ఓదెల మండల కేంద్రంలోని భ్రమ రాంబ మల్లికార్జునస్వామి ఆలయంలో శివరాత్రి వేడుకలు వైభవంగా జరిగాయి. ఆలయంలో పెద్దపల్లి సివిల్ కోర్టు జూనియర్ జడ్జి మంజుల, అడిషనల్ కలెక్టర్ వేణు, ఏసీపీ గజ్జి కృష్ణతోపాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మండలం తో పాటు హైదరాబాద్, సిద్దిపేట, మంచిర్యాలకు చెందిన భక్తులు ఓదెల మల్లి కార్జున స్వామి ఆలయాన్ని దర్శించుకుని పూజలు నిర్వహించారు. జాగారం చేసే భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయగా, లింగోద్భవ కాలంలో గర్భగుడిలో శేషాలింగేశ్వరునికి బిల్వపత్రి సమర్పించారు. భక్తుల కాలక్షేపం కోసం గానలహరి, భజన మండలి కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమా లను నిర్వహించారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా ఈవో సదయ్య, ఆలయ సిబ్బంది ఏర్పాట్లు చేశారు.


◄ ఓదెల ఆలయంలో అభిషేకం చేస్తున్న పెద్దపల్లి జిల్లా న్యాయాధికారి మంజుల


వేములవాడలో కళాకారుడి ప్రదర్శన




స్వామివారి దర్శనానికి వస్తున్న శివ స్వాములు


కోటిలింగాల ఆలయం వద్ద గోదావరిలో భక్తుల స్నానాలు


భక్తులతో నిండిపోయిన వేములవాడ జాతర గ్రౌండ్





నగునూర్ త్రికూటాలయం వద్ద, గోపాల్‌పూర్‌లో మొక్కులు చెల్లించుకోవడానికి బారులుదీరిన భక్తులు

ఓం నమః శివాయ

- వైభవంగా మహా శివరాత్రి వేడుకలు - శైవక్షేత్రాలకు పోటెత్తిన భక్తులు - శివనామస్మరణతో మార్మోగిన పరిసరాలు

మహాశివరాత్రి వేడుకలు బుధవారం వైభవంగా సాగాయి. వేకువజాము నుంచే ఆయా మండలాల్లోని శైవక్షేత్రాల వద్ద భక్తులు బారులు దీరారు. భక్తుల శివనామస్మరణతో ఆలయాల పరిసరాలు మార్మోగాయి. పరమ శివుడిని దర్శించుకునేందుకు రాత్రి జాగరణ పాటించే భక్తుల రాకతో ఆలయాల వద్ద రద్దీ కనిపించింది.

కరీంనగర్ రూరల్, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ మండలంలో మహాశివరాత్రి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. పలు గ్రామాల్లోని శివాలయాల్లో ఉదయం నుంచి భక్తులు బారులుదీరారు. నగునూర్ త్రికుటాలయంతోపాటు, దుర్గదేవి ఆలయం, సత్యనారాయణస్వామి ఆలయాల్లో భారీ సంఖ్యలో భక్తులు మొక్కలు చెల్లించుకున్నారు. గోపాల్‌పూర్ మల్లికార్జునస్వామి ఆలయం, శివాలయాల్లో అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ ఎర్ర సంజీవ్, ఆలయ కమిటీ సభ్యులు, సింగిల్ విండో మాజీ చైర్మన్ మంద రాజమల్లు, వైస్ చైర్మన్ మెండె శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

మానకొండూర్/ తిమ్మాపూర్/ జమ్మికుంట రూరల్/ గన్నేరువరం/ రామడుగు/ చిగురుమామిడి/ గంగాధర/ ఇల్లందకుంట/హుజూరాబాద్/సైదాపూర్/శంకరపట్నం/హుజూరాబాద్‌రూరల్/వీణవంక: మండలాలు, గ్రామాల్లో మహాశివరాత్రి వేడుకలు బుధ వారం వైభవంగా జరిగాయి. తెల్లవారు జామునే భక్తులు శివాలయాలకు క్యూక ట్టారు. శివుడికి ఫలపంచామృత, క్షీర, జలాభిషేకాలు నిర్వహించారు. శివ-పార్వతుల కల్యాణోత్సవం నిర్వహించారు. ఆల యాలన్నీ శివనామస్మరణతో మార్మోగాయి. తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలో మృత్యుంజయ ఆలయంలో, చిగురు మామిడి మండల కేంద్రంలోని చంద్రశేఖర్-పార్వతి దేవాలయంలో రాష్ట్ర బీసీ, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ప్రజలందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. గంగాధర మండలంలోని కొండన్నపల్లిలో జరిగిన అభిషేకంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. జమ్మికుంట శివాలయంలో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, ఎరబెల్లి సంపత్‌రావు ప్రత్యేక పూజలు చేశారు. మానకొండూర్ మండలం గంగిపల్లిలో భ్రమరాంబ మల్లికార్జునస్వామి కల్యాణోత్సవంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొని పూజలు చేశారు. అమ్మవారికి తలంబ్రాలు సమర్పించారు. హుజూరాబాద్ మున్సిపల్ పరిధిలోని బోర్నపల్లి శివాలయంలో కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్, ఏసీపీ శ్రీనివాస్‌జీ, హుజూరాబాద్ శివాలయంలో ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.

సైదాపూర్ మండలం గుజ్జులపల్లి, బొమ్మకల్ గ్రామాల్లోని శివాలయాల్లో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక పూజలు చేసి, శివలింగానికి అభిషేకాలు నిర్వహించారు. గుజ్జులపల్లి శివాలయంలో ఎమ్మెల్సీ పట్టభద్రుల బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి, బీజేపీ రాష్ట్రకార్యవర్గసభ్యుడు జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.

చిగురుమామిడి మండలం ఉల్లంపల్లిలో మల్లికార్జున స్వామి క్షేత్రంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి, ఆదిలాబాద్ జిల్లా వెహికల్ ఇన్‌స్పెక్టర్ పూజల్లో పాల్గొన్నారు. ఇల్లందకుంట మండల కేంద్రంలోని శ్రీసీతారామ చంద్రస్వామి దేవాలయ అనుసంధానంలోని శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో, గన్నేరువరం మండలం ఖాసింపేట మానసాదేవి, ఇతర మండలాలల్లోని ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి.

శంకరపట్నం మండలం కొత్తగట్టు శ్రీమత్స్యగిరీంద్రస్వామి ఆలయ ఆవరణలో భక్తులు అగ్ని గుండాల్లో నడిచి వారి భక్తిని చాటుకున్నారు.

చొప్పదండి: మండలంలోని ప్రాచీన శివకేశవ ఆలయంలో స్వామి వారి దర్శనం కోసం భక్తులు బారులుదీరారు. అభిషేక పూజలు నిర్వహించారు. శివ పార్వతుల కల్యాణాన్ని నిర్వహించారు.

శంకరపట్నం: మండలంలోని చింతల పల్లి గ్రామంలోని భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామిని బీజేపీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి నాయకులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సైదాపూర్: మండలంలోని గుజ్జులపల్లి శివాలయంలో బుధవారం శివరాత్రి పర్వదినం సందర్భంగా హుజూరాబాద్‌లోని శ్రీవాగ్దేవి డిగ్రీకళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు 15మంది భక్తులకు సేవలందించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ వారిసేవలను గుర్తించి అభినందించారు.



చిగురుమామిడిలో పూజలు చేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



గంగిపల్లిలో తలంబ్రాలు తీసుకొస్తున్న ఎమ్మెల్యే సత్యనారాయణ



అభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



బోర్నపల్లిలో ప్రత్యేక పూజలు చేస్తున్న కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్



హుజూరాబాద్‌లో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డిని ఆశీర్వదిస్తున్న అర్చకులు





కరీంనగర్ రామేశ్వరాలయంలో బారులుదీరిన భక్తులు, ఇల్లందకుంటలో శివపార్వతుల కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం

(5వ పేజీ తరువాయి)

వినియోగించుకునేందుకు వీలుగా ఓటర్లుగా నమోదైన ఉన్న ఉద్యోగులకు ప్రత్యేక సెలవు సౌకర్యం కల్పించారు. కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టభద్రుల నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా వి.నరేందర్‌రెడ్డి, బీజేపీ అభ్యర్థిగా సి.అంజిరెడ్డి, బహుజన సమాజ్‌పార్టీ అభ్యర్థిగా ప్రసన్న హరికృష్ణ, ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి సర్దార్ రవీందర్‌సింగ్‌తోపాటు మరో 52 మంది బరిలో ఉన్నారు. ఇదే జిల్లాలకు చెందిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి మల్క కొమురయ్య, పీఆర్టీయూ అభ్యర్థిగా వంగ మహేందర్‌రెడ్డి, జాక్టో అభ్యర్థిగా ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్‌రెడ్డితోపాటు మరో 12 మంది పోటీ చేస్తున్నారు. అభ్యర్థులందరూ చివరి క్షణం వరకు హోరాహోరీగా ప్రచారం నిర్వహించారు.

- **ఎన్నికలకు భారీ బందోబస్తు**

ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. సీపీ అభిషేక్ మొహంతి నేతృత్వంలో నలుగురు ఏసీపీలు, 17 మంది సీఐలు, 31 మంది సబ్‌ఇన్‌స్పెక్టర్లు, 350 ఎఎస్ఐ నుంచి కానిస్టేబుల్స్, హోంగార్డులు ఎన్నికల విధులు నిర్వహిస్తున్నారు. ఇందులో 84 మంది మహిళా పోలీసులతోపాటు 12 మంది పెట్రోలింగ్ బృందాలను రంగంలోకి దింపారు.

మహాలక్ష్మి యాగం.. నమ్మాళ్వారు మోక్షోత్సవం



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న అర్చకుడు

కరీంనగర్ కల్చరల్, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి) : నగరంలోని యజ్ఞవరాహక్షేత్రంలో బుధవారంతో వార్షిక అధ్యయనోత్సవాలు ముగిసాయి. భద్రాద్రి దేవస్థాన స్థానాచార్యులు స్థలశాయి బృందం వైదిక నిర్వహణలో ఉదయం మహాలక్ష్మీయాగం, సాయంత్రం నమ్మాళ్వారు మోక్షోత్సవం శాస్త్రోక్తంగా నిర్వహించారు. సర్వవైదిక సంస్థానం ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ శ్రీభాష్యం వరప్రసాదశర్మ, సభ్యులు పాల్గొన్నారు.

పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలి



సమావేశంలో మాట్లాడుతున్న కొప్పుల శంకర్

హుజూరాబాద్, ఫిబ్రవరి 26(ఆంధ్రజ్యోతి): పంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ అన్నారు. బుధవారం హుజూరాబాద్‌లో తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశం కొత్తూరు మల్లయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ పంచాయతీ కార్మికులపెండింగ్ జీతాలు చెల్లించకుంటే దశలవారీగా ఆందోళ నలకు సన్నద్ధమవుతామన్నారు. కార్యక్రమంలో నాయకులు రవీందర్‌రావు, సారయ్య, కొంరయ్య, శంకర్, లక్ష్మీనారాయణ, ప్రేమ్‌కుమార్, సంపత్, సమ్మయ్య, చంద్రయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద మహిళలకు చీరల పంపిణీ

కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 26: మహాశివరాత్రి సందర్భంగా వాసవీ క్లబ్ ఆఫ్ శాతవాహన ఆధ్వర్యంలో నిరుపేద మహిళలకు చీరలను పంపిణీ చేశారు. బుధవారం నగరంలోని నలుగురు నిరుపేద మహిళలకు క్లబ్ అధ్యక్షుడు ఎలగందుల మునీందర్ ఆధ్వర్యంలో చీరలను అందజేశారు. ఈ సందర్భంగా మునీందర్ మాట్లాడుతూ క్లబ్ తరఫున నిరుపేదలకు కుట్టుమిషన్లు, నిరుపేద విద్యార్థులకు సైకిళ్లు, పుస్తకాల పంపిణీ వంటి సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్లు చెప్పారు. క్లబ్ కోశాధికారి రాచమల్ల భద్రయ్య, ఆర్యవైశ్య యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు జిడిగె సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఇవేమి ఎండలు బాబోయ్..

- వేసవికి ముందే భానుడి ప్రతాపం
- మరో నాలుగు రోజుల్లో పెరగనున్న తీవ్రత



కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): వేసవికి ముందే ఎండలు మండిపోతున్నాయి. ఈఏడు ఫిబ్రవరిలోనే సూర్యుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. సంక్రాంతి సమయంలో రాత్రి చలి, పగలు ఎండలతో విచిత్ర వాతావరణం నెలకొని ప్రజలు ఇబ్బందులు పడ్డారు. నవంబ రులో మొదలయ్యే చలి తీవ్రత డిసెంబరులో పెరిగి జనవరి మూడోవారం నుంచి కొంత తగ్గుతూ వచ్చి మహాశివరాత్రికి తగ్గిపోతుందనే నానుడి. ఈసారి వాతావరణంలో భారీ మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఫిబ్రవరి రెండో వారం నుంచే ఎండల తీవ్రత పెరుగుతూ సాధారణ ఉష్ణోగ్రతలు 33 నుంచి 34,35 డిగ్రీలకు చేరుకున్నాయి. ఉదయం ఏడు గంటల నుంచే ఎండ వేడిమి పెరుగుతుండడంతో ఫ్యాన్లు, కూలర్లు, ఏసీలు లేనిదే మధ్యాహ్నం వేళల్లో ఇళ్లలో ఉండలేని పరిస్థితి నెలకొన్నది. మార్చి రాక ముందే ఎండల తీవ్రత ఇలా ఉంటే మార్చి, ఏప్రిల్, మేంలో ఉష్ణోగ్రతలు పెరిగి ఎండలు మండిపోవడం ఖాయమని ప్రజలు ఆందో ళన చెందుతున్నారు. జిల్లాలో మూడు, నాలుగు రోజులుగా కనీస ఉష్ణోగ్రతలు 18, 19 డిగ్రీల సెల్సియస్‌గా నమోదవుతుండగా గరిష్ట ఉష్ణోగ్రతలు 34 డిగ్రీలుగా నమోదవుతున్నాయి. మరో నాలుగైదు రోజులు ఎండల తీవ్రత అధికంగా ఉండే అవకాశాలున్నాయని, ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని వాతావరణశాఖ హెచ్చరించింది. కనీస ఉష్ణోగ్రతలు 19 డిగ్రీలకుపైన గరిష్ఠంగా 35, 36 డిగ్రీ లకు చేరుకునే అవకాశముంది. ఎండల తీవ్రత అధికమ వుతుండడంతో సాగు, తాగునీరు, కరెంటు కష్టాలు తప్పక పోవచ్చని జిల్లా వాసులు ఆందోళన చెందుతున్నారు. కరీం నగర్ సమీపంలోని లోయర్ మానేరు రిజర్వాయర్ (ఎల్ ఎండీ)లో రోజురోజుకు నీటి మట్టం తగ్గుతోంది. ప్రస్తుతం 12.982 టీఎంసీలకు నీరు నిలువ ఉన్నది. చొప్పదండి, హుజూరాబాద్ నియోజకవర్గాల్లోని కొన్ని ప్రాంతాల్లో వరి పంటలకు సాగునీరందక పంటలు ఎండిపోతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎండల తీవ్రత అధికంగా ఉండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వస్తే జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు.

మంద కృష్ణ మాదిగకు సన్మానం

జమ్మికుంటరూరల్, ఫిబ్రవరి 26(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లోని విశ్వేశ్వరయ్య భవన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్‌లో పద్మశ్రీఅవార్డు గ్రహీత, ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ సాధకుడు మందకృష్ణ మాదిగను ఎన్‌పీడీసీఎల్ అసి స్టెంట్ లైన్‌మెన్ గంగారపు రాజయ్య బుధవారం ఘనంగా సన్మానించారు.

మొక్కు చెల్లించుకున్న నాయకుడు

గంగాధర, ఫిబ్రవరి 26(ఆంధ్రజ్యోతి): బొమ్మలమ్మగుట్ట వద్ద మండలంలోని బొమ్మకంటిపల్లికి చెందిన కాంగ్రెస్ నాయకుడు బొమ్మకంటిసంపత్ 101 కొబ్బరి కాయలతో మొక్కులు చెల్లించుకున్నారు. ఎమ్మెల్యేగా మేడిపల్లి సత్యం గెలు పొందిన తరువాత 101 కొబ్బరికాయల మొక్కు చెల్లిస్తానని మొక్కుకున్నాడు. కోరిక నెరవేర్చిన బొమ్మలమ్మకు మొక్కులు చెల్లించుకున్నాడు.

రాష్ట్రస్థాయి వైజ్ఞానిక సదస్సుకు పెద్దపల్లి జిల్లా సైన్స్ అధికారి ఎంపిక

పెద్దపల్లి కల్చరల్, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి వైజ్ఞానిక సదస్సుకు పెద్దపల్లి జిల్లా సైన్స్ అధికారి, కన్నాల ప్రభుత్వ పాఠశాలలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు బి.రవినందన్‌రావు ఎంపికైనట్లు డీఈవో మాధవి ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఎస్‌సీఈఆర్‌టీలో నిర్వహించే వైజ్ఞానిక సదస్సుకు హాజరుకావాలని డీఎస్‌వోకు ఆహ్వానం అందినట్లు తెలిపారు. సైన్స్ ఇన్ అవర్ వరల్డ్ ప్రధాన ఇతివృత్తంతో ఈ ఏడాది సదస్సు జరుగుతుండగా విజ్ఞాన శాస్త్ర విద్యలో ప్రమాణాలు పెంచేందుకు శాస్త్రీయ ప్రమాణాలు అనే ఉప అంశంలో డీఎస్‌వో తన పరిశోధనా పత్రంను సమర్పించనున్నారు.

ముమ్మరంగా తనిఖీలు



కోతిరాంపూర్‌లో పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న పోలీసులు

- ఓవైపు మహాశివరాత్రి వేడుకలు, మరోవైపు ఎమ్మెల్సీ ఎన్నికలు
- అప్రమత్తమైన పోలీసులు
- జిల్లా వ్యాప్తంగా భారీ బందోబస్తు

కరీంనగర్ క్రైం, ఫిబ్రవరి 26(ఆంధ్రజ్యోతి): ఓ వైపు మహా శివరాత్రి వేడుకలు, మరోవైపు ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో బుధవారం జిల్లా వ్యాప్తంగా పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. మహా శివరాత్రి సందర్భంగా ఆలయాల వద భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఆలయాల్లో భక్తుల దైవ దర్శ నాలు గురువారం ఉదయం వరకు కొనసాగడం, గురువారం ఉదయం 8 గంటల నుంచి ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రారంభం కానుండడంతో పోలీసులను మోహరించారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 103 పోలింగ్ కేంద్రాలకు బుధవారం బ్యాలెట్ బాక్సులను కట్టుదిట్టమైన భద్రత మధ్య అంబేద్కర్ స్టేడియం నుంచి తరలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేశారు. జిల్లా అంతటా 144 సెక్షన్ అమలులో ఉంది. ప్రతీ పోలింగ్ కేంద్రం వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ సీసీ కెమెరాలు 200 మీటర్ల వరకు నిరంతరం వీడియో రికార్డు చేయనున్నాయి. కంట్రోల్ రూమ్ నుంచి పోలీసు అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ క్షేత్రస్థాయిలోని సిబ్బందికి సూచనలు జారీ చేయనున్నారు. జిల్లా వ్యాప్తంగా 12 పెట్రోలింగ్ పోలీసు టీంలను ఏర్పాటు చేశారు. మద్యం షాపులు మూసివేసినా కొందరు అక్రమంగా విక్రయించే అవకాశం ఉందని, కొందరు అభ్యర్థులు డబ్బులు పంపిణీ చేస్తున్నారనే వదంతులు రావడంతో పోలీసులు అప్రమత్తమ య్యారు. కమిషనరేట్ వ్యాప్తంగా పోలీసులు వాహనాల తనిఖీలను ముమ్మరం చేశారు. అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారణ అనంతరం వదిలిపెడుతున్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి



గన్నేరువరం జడ్పీ హైస్కూల్‌కు సామగ్రితో చేరుకుంటున్న పోలింగ్ సిబ్బంది

జమ్మికుంట/గన్నేరువరం/గంగాధర, ఫిబ్రవరి 26(ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్సీ ఎన్నికలకు అధికారులు పూర్తి ఏర్పాట్లు చేశారు. బుధవారం సాయంత్రం పోలింగ్ సిబ్బంది బ్యాలెట్ బాక్సులు, ఓటింగ్ సామగ్రితో పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. గురువారం ఉధయం 8గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు ఎన్నిక జరుగనుంది. ఓటర్ స్లిప్, ఆధార్ కార్డు, ఓటర్ కార్డు వెంట తెచ్చుకోవాలని ఓటర్లకు సూచించారు. గన్నేరువరం మండల వ్యాప్తంగా గ్రాడ్యుయేట్ ఎన్నికలకుగాను 842 ఓటర్లు ఉండగా, టీచర్ ఎన్నికలకు గాను 10మంది ఓటర్లు ఉన్నట్లు ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. గంగాధర మండల వ్యాప్తంగా 2934పట్టభద్రులు, 110ఉపాధ్యాయ ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

మానకొండూర్: మానకొండూర్‌లోని బాలుర ఉన్నత పాఠశాలలో అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. మానకొండూర్‌లో పట్టభద్రులకు నాలుగు, టీచర్స్‌కు ఒక్క పోలింగ్ బూత్‌ను ఏర్పాటు చేశారు. మండలంలో 3548 పట్టభద్రుల ఓటర్లు ఉండగా 56 మంది పోటీలో ఉన్నారు. 48 టీచర్ల ఓటర్లు ఉండగా 15మంది పోటీలో ఉన్నారు. పట్టభద్రులకు 336పోలింగ్ కేంద్రంలో 869మంది ఓటర్లు, 337పోలింగ్ కేంద్రంలో 881 ఓటర్లు, 338 పోలింగ్ కేంద్రంలో 870మంది ఓటర్లు, 339 పోలింగ్ కేంద్రంలో 928 మంది ఓటర్లు ఉండగా మొత్తం 3548మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. టీచర్ ఎమ్మెల్సీకి 173పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా 48 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

హుజూరాబాద్/సైదాపూర్/శంకరపట్నం: హుజూరాబాద్‌లో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఎన్నికలు జరగనున్నాయి. హుజూరాబాద్‌లో పట్టభద్రులు 4769, టీచర్స్ 263మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. సైదాపూర్ మండలంలో 1981మంది పట్టభద్రులు, 51మంది టీచర్స్ ఓట్లు ఉన్నాయి. శంకరపట్నం మండలం కేశవపట్నంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సిబ్బంది, బ్యాలెట్ బాక్సులు చేరుకున్నాయి.

ఇల్లందకుంట: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వాహణ కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. 348, 349 పోలింగ్ కేంద్రాల్లో పట్ట భద్రులు 1103 మంది ఓటర్లు, 177 పోలింగ్ కేంద్రంలో 46మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారు. 12మంది పోలింగ్ సిబ్బంది ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ రాజకుమార్ బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

వీణవంక, ఫిబ్రవరి 26(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎల్బాక గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ సినియర్ నాయకుడు నల్ల గోని వీరయ్య గుండేపోటుతో మృతిచెందగా కాంగ్రెస్‌పార్టీ నియోజికవర్గ ఇన్‌చార్జీ వొడితెల ప్రణవ్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ వేర్వేరుగా పరామర్శించారు. వీరయ్య పాడేను ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ మోశారు. వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. వీరి వెంట కొమ్మిడి రాకేష్ రెడ్డి, ఎక్కటి రఘుపాల్ రెడ్డి,గంగాడి రాజి రెడ్డి, చింతల శ్యాంసుందర్‌రెడ్డి,నల్ల కొండాల్ రెడ్డి,శీలం సురేందర్ రెడ్డి,మంద అనిల్ రెడ్డి, గెల్లుశ్రీనివాస్, భగవాన్ రెడ్డి న్నారు.

అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

జమ్మికుంట, ఫిబ్రవరి 26 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్‌పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొలుగూరి సద య్య బుధవారం వేర్వేరు ప్రకటనలో తెలిపారు.